


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 04 ఆగస్టు 2025 పేజీలు 04


# పదకొండేళ్ళ కల నెరవేరిన వేళ



- ▶ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ షురూ
- ▶ మండలంలో 1538 కొత్త రేషన్ కార్డులు
- ▶ కొత్తగా 2084 మంది సభ్యులు చేరిక
- ▶ ప్రతి నెల 297.49 మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యం కోట
- ▶ అర్హులకు చేకూరుతున్న సంక్షేమ పథకాల లబ్ధి
- ▶ ప్రభుత్వ నిర్ణయంతో పేద ప్రజల్లో ఆనందం

3లో

# ఆక్రమణకు గురైన

## అటవీ భూముల పునరుద్ధరణ

**చింతలమానేపల్లి, ఆగస్టు 3, సూర్య మేయర్ న్యూస్**

మండలంలోని దిందా, దండేపల్లి గ్రామాలలో ఆక్రమనకు గురైన అటవీ ప్రాంతంను అటవీ శాఖ అధికారులు పునరుద్ధరణకై సిసిటి ట్రెంచ్ పనులు చేశారు. ఈ పునరుద్ధరణ కార్యక్రమంలో శాంతారామ్ ఐఎఫ్ ఎస్ ఎఫ్ డి పి



టి, నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఐఎఫ్ఎస్ డీఎఫ్ఓ, సుశాంత్ బోబడే ఐఎఫ్ఎస్ ఎఫ్ డి ఓ, సుభాష్ ఎఫ్ ఆర్ ఓ, సంతోష్ కుమార్ కౌటాల సిఐ, చింతలమనేపల్లి ఎస్సై ఇస్లావత్ నరేష్, అటవీ శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పైననే నివాసాలు ప్రయాణీకుల పాలిట శాపాలు



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని జాతీయ రహదారులు పశులు నివాసాలుగా మార్చుకొని యధేచ్ఛగా జీవిస్తున్నాయి.పశువుల యాజమానులు సైతం వాటిని తీసుకొని పోవడంలో నిర్లక్ష్యాన్ని వహించడంతో రహదారుల పై ప్రయాణాన్ని సాగించే వాహదారులు నానా ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు.ప్రయాణీకుల పాలిట రోడ్ల పై ననే పశులువులు నివాసాలు ఉండడమే కాకుండా ఇష్టా రీతిని తిరుగుతుండడంతో ప్రయాణీకల పాలిట శాపంగా మారుతున్నది.పశువులను రోడ్ల మీదకు రాకుండా కట్టడి చేయాల్సిన కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పశువల వలన జరిగే ప్రమాదాలకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు.పశులువు యాజమానులు ఎవరో తెలిసికోని పశువులను రోడ్ల మీద నివాసాలు ఉండకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు పడకముందే కార్పోరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహణదారులు కోరుతున్నారు.నిద్ర మత్తులో ఉన్న కార్పోరేషన్ అధికారులు ఏ మేరకు స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..!

# నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం "ఉల్లాస్"

## వయోజన విద్యాశాఖ డైరెక్టర్ డా. జి.ఉషారాణి

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని వయోజన విద్యాశాఖ డైరెక్టర్ డా. జి.ఉషారాణి అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా వయోజన విద్యా కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి ఉల్లాస్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆండాలమ్మ కాలనీలో వయోజన విద్య కార్యక్రమాల ద్వారా వృత్తి శిక్షణ, అక్షరాస్యత పొందిన మహిళలతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. వయోజన విద్య ద్వారా అక్షరాస్యులై ఓపెన్ టెన్త్, ఇంటర్ ద్వారా ఉన్నత చదువులను చదువుకోవడం ఎంతో మందికి ఆదర్శమని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ చౌదరి, సత్యనారాయణమూర్తి, డి.ఆర్.పి. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో

# ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**సిరికొండ,ఆగస్టు 3, సూర్య మేజర్ న్యూస్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం సిరికొండ కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయం ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయిలో 52 గ్రామాల గ్రామ పటేల్ ,రాయి సెంటర్ సర్మేడిలు ,ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ అనుబంధం సంఘాలు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ ,ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మరియు బోథ్ ఇన్చార్జి ఆడే గంజేందర్ సహకారంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జెడ్పీటీసీ,ఎంపిపి ,సర్పంచులు ,వార్డు మెంబర్ విజయాన్ని సాధించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. (మిగితా. 8లో )



# ఖానాపూర్‌లో జనహిత పాదయాత్ర



**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంతో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర నిర్వహించినారు. ఈ పాదయాత్ర బాదనకుర్తి గ్రామం నుండి ప్రారంభమై సుర్జాపూర్, మస్కాపూర్ గ్రామాల గుండా ఖానాపూర్ పట్టణంలో ప్రవేశించింది.ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్,పద్మావతి నగర్,బస్టాండ్, అంగడి బజార్,శివాజీనగర్,శాంతి నగర్, సుభాష్ నగర్, విద్యానగర్ గుండా తెలంగాణ తల్లి విగ్రహం వరకు కొనసాగింది.రానున్న ఎన్నికల లో గెలుపు కోసం దిశానిర్దేశం చేయడానికి ఈ యాత్ర చెప్పినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తెలిపారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలన ను ఆయన ఎండగట్టారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలను,ప్రజలు పొందుతున్న లాభాలను వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు రాని ప్రతిఒకరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.పిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క,మాజీమంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్,అత్రం సుగుణ తదితరులు కాంగ్రెస్ పాలనను వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో రాష్ట్ర వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పర్యటన

**కాసిపేట, ఆగస్టు 3, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల్లో 100% అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యా శాఖ డైరెక్టర్ ఉషారాణి పర్యటించారు. ముత్యంపల్లి రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధియే దేశాభివృద్ధి - ప్రతి వ్యక్తి చదువుకోవడం ప్రాథమిక



అవసరం అన్నారు. 100 రోజుల్లో 100% అక్షరాస్యత సాధించుటకు కృషి చేసిన జిల్లా వయోజన విద్యా శాఖ వారిని, సెర్ప్ సిబ్బందిని అభినందించారు. అనంతరం అభ్యాసకులతో స్వయంగా ముచ్చటించారు. అక్షరాస్యత కేంద్రాల్లో నేర్చుకున్న విద్యను పలకా, బలపం పట్టుకుని తమ పేర్లను రాసి డైరెక్టర్ కి చూపెట్టారు. ఉల్లాస్ కార్యక్రమం గురించి డైరెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ ద్వారా విద్యను అభ్యసించాలని అన్నారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు ఈ నెల 18 ఆగస్టు లోగా అడ్మిషన్స్ పొందాలని అన్నారు. మండలంలో మొదటిసారిగా పర్యటించిన నేపథ్యంలో జిల్లా వయోజన విద్యాశాఖ సిబ్బంది , సెర్ప్ సిబ్బంది తరుపున డైరెక్టర్ కి పూల మొక్కను అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ఎపియం రాజ్ కుమార్, డిఆర్పీలు శంకరి, సుమన్, సిసి లు ఎస్ రాజమల్లు, పీ రాజమాలు, అశోక్, లక్ష్మీ, శారదా, వసంత ఎమ్మెస్ సిబ్బంది, వాలంటరీ టీచర్లు, అభ్యసకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన స్నేహితుల దినోత్సవ సంబరాలు

**కుబీర్,ఆగస్ట్ 03,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో 2000-2001 పదవతరగతి విద్యా సంవత్సరానికి సంబంధించిన మిత్రులందరు ఒక్క దగ్గర సమావేశమయ్యారు.ఈ సందర్భంగా"వీరి వీరి గుమ్మడి పండు వీరి పేరేమి"-దాగుడుమూతల దండకోర్ వీరి పేరేమి"పోలీసులు వస్తున్నారు-ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ సంబర్ బుడ్డి అంటూ" ఆటలు ఆడి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.శ్రీకృష్ణుడు-కుచేలుడు""""వలె అందరూ కలిసిమెలిసి, నలుగురికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. చిన్నప్పటి ఆటలను గుర్తుకు చేసుకొని,ఆటలు ఆడి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుత కాలంలో అందరూ ప్రస్తుత కాలంలో బిజీగా ఉండడం వలన,ఒకరినొకరు కలవడం కరువైందని,ఇకపై అందరూ కష్టసుఖాలలోనే కాకుండా,వీలైనంత మట్టుకు ప్రతిరోజు కలుసుకోవాలని, అందుబాటులో లేని



వారు చరవాణి ద్వారా బాగోగులు తెలుసుకోవాలని సాప పందరి తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మేర సతీష్,అల్కే పోతన్న, ఏ. దత్తాత్రి, సనాది పీరాజీ,ఫయాజ్,వడ్ల ప్రకాష్, చంద్రశేఖర్ షాహానే, పోశెట్టి నాయుడి, ఏ ప్రభు మిత్రులందరు కలుసుకొని తీపి పదార్థాలు ఒకరికి ఒకరు తినిపించుకొని ఆప్యాయతలను పంచుకున్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థికి అపన్న హస్తం

**మందమర్రి, ఆగస్టు 3, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని మొదటి జోన్‌లో నివాసముంటూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థి ఎగ్గేటి రుతిక్ విద్యా అభ్యాసానికి గాను ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మేమున్నామని ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. దాతలు విరాళాల రూపంలో సేకరించిన ఐదు వేల రూపాయల నగదును ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ లు మాట్లాడుతూ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రుతిక్ స్కూలు ఫీజు చెల్లించ లేని స్థితిలో ఉన్నారని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం



అందివ్వడంతో స్పందించిన సంస్థ సభ్యులు, దాతల సహకారంతో 5000 రూపాయలు సేకరించి విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు. పట్టణ ప్రజలు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో పేదరికంతో, ఎలాంటి ఉపాధి లేకుండా బాధపడుతున్న వారి వివరాలను తమ దృష్టికి తీసుకు వస్తే వారికి సంస్థ పరంగా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలుస్తామన్నారు. కాగా నిరుపేద విద్యార్థి స్కూల్ ఫీజుల కోసం సహకరించిన తన్నీరు మధుకర్, బిర్లా టిఎస్ఎం దాడి రాజు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, జావిద్ పాషా, లోబో, చింటూ, రాజు, నాగరాజు, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**జన్నారం, ఆగస్ట్ 03, సూర్య మేజర్ న్యూస్ :** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అనే సామెత అక్షరాల నిజమని చెప్పక తప్పదు. స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం జన్నారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మీ స్నేహితుడు కుబేరుడు అయితే సాయం కోసం చేయి చాచకు, నీ మిత్రుడు కుచేలుడైతే అతడి కష్టం పసిగట్టి సాయం చేయి, అడగలేదని ఆగిపోవద్దు, అదే స్నేహితుని లక్ష్యం. అలాంటి స్నేహితుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకోవడం సంతోషంగా ఉందని, విడదీయరాని బంధం ఎప్పటికీ ఇలాగే ఉండాలని, ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో

### ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

మొదటి పేజీ తరువాయి....

ప్రతి ఓటర్‌కు కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం యువజన ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని అన్నారు. గతంలో పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఇండ్ల లేకుండా డబుల్ బెడ్ రూమ్ కోసం ఎదురు చూస్తూ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల ,ఉచితం బస్సులు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ ,రైతు బంధు, 200 యూనిట్ కరెంట్ ,500 కే సిలిండర్లు, వరి రైతులకు 500 బోనస్, మహిళా సంఘాలకు పావలా వడ్డీ ఇలా ప్రభుత్వంలో జరుగుతుందని దశాబ్ద కాలంగా పెండింగ్ ఉన్న రైతుల యొక్క రుణాలను మాఫీ చేసిందని, గ్రామంలో రోడ్డు వేశారని ,అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచులు భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ్ పటేల్, షేక్ ఇమామ్, మైనార్టీ ప్రెసిడెంట్ రంజాన్,కంచన లక్ష్మణ్,కుమరం యాదవ్ రావ్, కోట్నక్ పాండు, మాజీ సర్పంచులు కుమరం రఘురాం,పెందుర్ అనిల్ కుమార్, రీమ్మ సార్మేడి అమృత్ రావ్, నారాయణపూర్ సార్మేడి సుంగు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బొడ్డు నవీణ కుమార్, బొడ్డు దత్తు, దత్తు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్క జంగు,దుర్వ ఆనంద్ రావ్ ప్రకాష్, వివిధ గ్రామాల పటేల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంఘం నాయకుల అరెస్టు, విడుదల



**జన్నారం, ఆగస్ట్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో ఆదివారం ఉదయం స్థానిక పోలీసులు బీసీ సంఘం నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష ఆదేశాల మేరకు అరెస్టు చేస్తున్నామని చెప్పి తీసుకెళ్లారని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య తెలిపారు. కొన్ని గంటలపాటు స్టేషన్లో ఉంచుకొని సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ సైతం ఉన్నారు.

## ఆర్మూర్‌లో జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, ఆగస్టు03,సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్మూర్ బాపు జై భీమ్ జై సంవిధాన్ కు కొనసాగింపుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ శనివారం చేపట్టిన జనహిత పాదయాత్రలో మంత్రి సీతక్కతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



పాల్గొన్నారు. ఈ యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. దాదాపు మూడున్నర గంటల పాటు 10 కిలో మీటర్లు పాదయాత్ర సాగింది. ఆర్మూర్ టౌన్‌లోని ఆలూర్ రోడ్డులో పాదయాత్రకు ముందు ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షీనటరాజన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ పాదయాత్రలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

# పదకొండేళ్ల కల... నెరవేరిన వేళ...!

**- రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ షురూ - మండలంలో 1538 కొత్త రేషన్ కార్డులు - కొత్తగా 2084 మంది సభ్యులు చేరిక**

**- ప్రతి నెల 297.49 మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యం కోట - అర్హులకు చేకూరుతున్న సంక్షేమ పథకాల లబ్ధి - ప్రభుత్వ నిర్ణయంతో పేద ప్రజల్లో ఆనందం.**

**లక్షెట్టిపేట, ఆగస్టు 03, సూర్య మేజర్ న్యూస్**

**ప్రత్యేక కథనం :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డులను ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నేరవేరుస్తున్నారు.

రాష్ట్రంలో ఆర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మీసేవ, ప్రజాపాలన కేంద్రాల్లో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్న అధికారులు అర్హులైన వారి వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో ఆమోదిస్తున్నారు. దీంతో తమకు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఆశతో ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. నూతన కార్డుదారులకు సన్నబియ్యం తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరనుండడంతో ప్రభుత్వ నిర్ణయం పై అర్హులైన వారిలో ఆనందం వ్యక్తమవుతోంది. సుదీర్ఘ కాలం పాటు తెల్లరేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ బియ్యంకు దూరంగా ఉన్న వారంతా.. సెప్టెంబర్ మాసం నుంచి ఉచిత బియ్యాన్ని పొందనున్నారు.

## పదకొండేళ్ల నిరీక్షణకు తెర..

గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఏళ్లుగా నిలిచిపోయాయి. దీంతో కార్డుల్లో చేర్పులు, మార్పులకు సైతం అవకాశం లేకుండా పోయింది. అయితే ప్రభుత్వం అందించే పథకాలన్నింటికీ రేషన్ కార్డ్ ప్రామాణికంగా తీసుకోవడంతో వేలాది మంది కార్డు లేక వాటి లబ్ధికి దూరమయ్యారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డ్ లపై పదకొండేళ్ల రేషన్ కార్డుల నిరీక్షణకు తెరపడెలా నిర్ణయం తీసుకుంది. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యేడాది జనవరి 26వ తేదీన జిల్లాలోని మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడి అర్హులైన పేదలకు కార్డులను జారీ చేసి వారికి రేషన్ బియ్యం అందించింది. తాజాగా జిల్లాల వారిగా మండలంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ కార్డులను అందించే దిశగా చర్యలు చేపట్టింది.

## మండలంలో కొత్త రేషన్ కార్డులు 1538.

మండలంలో కొత్త రేషన్ కార్డులు 1538 కుటుంబాలకు అందగా 2084 మందికి ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ది పొందారు. ప్రజా పాలనతో పాటు మీసేవలో ధరఖాస్తు చేసుకోగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎంక్వరీ తర్వాత వీటిని అప్రూవల్ చేస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 2,732 అప్లికేషన్ రాగా అందులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దగ్గర 30 అప్లికేషన్ లు పెండింగ్ లో ఉండగా 2 అప్లికేషన్స్ డి ఎస్ లో పెండింగ్ లో ఉన్నవి కాగా 314 అప్లికేషన్ లు రిజెక్ట్ అవగ 2, 386 నూతన రేషన్ కార్డ్ అప్లికేషన్ లు అప్రూవ్ అయినవి.దీంతో చాలా మంది లబ్దిదారులు ఆన్లైన్‌లో తమ కార్డులను డౌన్లోడ్ చేసుకోగా,అధికారికంగా తహసీల్దార్ కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు అందుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు గతంలో కార్డులు ఉండి, తమ పిల్లలు, ఇతర కుటుంబ సభ్యుల చేరికకు ఏళ్ల తరబడి నిరీక్షించారు. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పిల్లల చేరికకు సైతం అవకాశం ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ మాసంలో మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి ఇవ్వగా..కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్దిదారులకు మాత్రం ఈ ఏడాది సెప్టెంబర్ మాసం నుంచి ఉచిత బియ్యం అందనున్నాయి. ఇదిలా ఉండగా ఒంటరి మహిళలు, ఆదరణ లేని అత్యంత దయ నీయ స్థితిలో ఉన్న నిరుపేదలకు అంత్యోదయ (35 కిలోల బియ్యం), అన్నపూర్ణ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి భరోసా కల్పించే విధంగా మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

## మండలంలో 24 రేషన్ దుకాణాలు

మండలంలో 24 రేషన్ షాపులు ఉన్నాయి. పాత, కొత్త రేషన్ కార్డులు కలుపుకుని 15,885కు పెరగగా, 44,075 మంది ఉచిత బియ్యం పొందుతున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మండలానికి నెలవారి కోట సన్న బియ్యం 297.49 టన్నులను పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016 నుంచి న్యూ రేషన్ కార్డుల కోసం వేలాది కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నారు. 2020లో కొంత మంది అర్హులైన నిరుపేద లకు కొత్త కార్డులను అందించి తిరిగి నిలిపివేశారు.

ఇన్నాళ్లకు న్యూ రేషన్ కార్డులు రానుండడంతో పేదోళ్ల కుటుంబాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి.

## మండలంలో ప్రస్తుతం 15,885 రేషన్ కార్డులు

మండలంలో ప్రస్తుతం 15,885 కుటుంబాలు రేషన్కార్డులను కలిగి ఉండగా వాటిలో 44,075 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం లబ్ది పొందుతున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. తద్వారా ప్రభుత్వ పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో పాటు మహాలక్ష్మి పథకం కింద అందించే రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ప్రయోజనాలను సైతం అందుకోనున్నారు. వీటితో పాటు ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం ఉంది. దీంతో తమకు కార్డులు ఎప్పుడు వస్తాయా అని ఆశగా ఎదురుచూస్తున్న వారిలో ప్రభుత్వ ప్రకటన ఆనందాన్ని రెట్టింపు చేసింది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఎక్కడ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోతుందోననే భయంతో దరఖాస్తుదారులు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోగా ఆయా తహసీల్దార్, పౌర సరఫరాల శాఖ కార్యాలయాల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేయడం అవసరం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి అప్రూవ్ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధముగా 11 ఏళ్ల తర్వాత ఇంత వేగవంతంగా మంజూరు చేయబడుతున్న నూతన రేషన్ కార్డుల ప్రక్రియను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజలు ఆందోళన చెందవద్దు. - తీసుకున్న నిర్ణయం వరంలా మారింది

**- కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, శాసనసభ సభ్యులు, మంచిర్యాల**



రేషన్ కార్డ్‌ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ అందుతుంది. గత ప్రభుత్వం ప్రజలను నిలువు దోపిడి చేసి నమ్మక ద్రోహం చేసింది. కానీ మా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రజలు ఎన్నుకున్నది, ప్రజల కోసం పని చేసేది, ప్రజల పక్షాన నిలబడేది, ప్రజల క్షేమాభివృద్ధికై పాటుపడేది. మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి దళారులను నమ్మి మోసపోకండి. ప్రభుత్వం నిష్పక్షపాతంగా పని చేస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందనివారు నేరుగా ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులను సంప్రదించండి. మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు నేను ఋణపడి ఉన్న మీ సమస్యల పరిష్కారానికై నేను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే పిఎస్ ఆర్ ( ఫైల్ ఫోటో )

### పభుత్వ ఆదేశాల మేరకే కొత్త కార్డుల జారీ

**- దిలీప్ , తహసీల్దార్, లక్షెట్టిపేట.**



కొత్త కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల మేరకు చేస్తున్నాం. మీ సేవా కేంద్రాల ద్వారా, ప్రజాపాలన ద్వారా అందిన దరఖాస్తులపై విచారణ చేస్తూ అర్హులైన వారి కార్డులకు ఆమోదం తెలుపుతున్నాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. ప్రభుత్వ తదుపరి ఆదేశాలకు అనుగుణంగా కార్డుల జారీపై చర్యలు తీసుకుంటాం.

### ఏడేళ్ల ఎదురుచూపులకు మోక్షం...

**- అవునూరి సౌజన్య, గృహిణి, జెండా వెంకటాపూర్**



8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు. భర్త ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొత్త రేషన్ కార్డు కోసం అనేక సార్లు అర్జీ పెట్టుకున్నా రాలేదు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఉచిత రేషన్ బియ్యం పొందలేకపోయాం. ప్రభుత్వం నుంచి రావాల్సిన కొన్ని పథకాలు కూడా అందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త తెల్ల రేషన్ కార్డు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది.

### ప్రభుత్వ నిర్ణయం.. పేదల పాలిట వరం

**- నందనకారి సంధ్యారాణి, గృహిణి, ఎల్లారం**



ఆరేళ్లుగా నాకు రేషన్ కార్డ్ లేక ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు అందక చాలా కష్టాలు పడ్డాము. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా కష్టాలు గట్టెక్కాయి. గత ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డ్ కోసం ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పట్టించుకున్న నాధుడే లేడు. కానీ ఇప్పుడు నేను నూతన రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజుల్లోనే రేషన్ కార్డ్ వచ్చింది. నాకు చాలా సంతోషంగా ఉంది. మాలాంటి పేదల పాలిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం

---

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జన్నారం, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో ఈనెల 4న 33 కెవి లైన్ మరమ్మతులు కారణంగా జన్నారం కవ్వాల్ కలమడుగు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని లక్షెట్టిపేట ట్రాన్స్ కో ఏడిఈ ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ లో పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వినియోగదారులకు సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

## మహా గర్జన సభకి పింఛన్ దారులు భారీ ఎత్తున తరలాలి

**కాసిపేట,ఆగస్టు 3,సూర్య మేజర్ న్యూస్**



మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించతలపెట్టిన చేయూత పింఛన్దారుల మహా గర్జన మహాసభకు పింఛన్దారులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ కోరారు. మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నాయకత్వం సారథ్యంలో ఏర్పాటు చేసిన చేయూత పింఛన్దారుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పింఛన్దారులు పడుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి జిలకర శంకర మాదిగ, కన్వీనర్ క్రాంతి, కో కన్వీనర్ వెంకటేష్, సీనియర్ నాయకులు లంక లక్ష్మణ్, దాసరి శంకర్, గొడిసెల బాపు, కృష్ణ, కిషన్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సుమన్, తిరుపతి, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

## ఏపీఎంగా బాధ్యతలు స్వీకరణ

**కాసిపేట, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల ఏపీఎంగా రాజ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు హాజీపూర్ కు బదిలీపై వెళ్లడంతో జైపూర్ నుంచి బదిలీపై వచ్చిన రాజ్ కుమార్ కాసిపేట ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించడంతో ఐకెపి సిబ్బంది ఆయనకు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## పిబదిలీ నిలిపివేయాలి

**కాసిపేట, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కమల బదిలీని నిలిపివేయాలని తుడుం దెబ్బ గిరిజన సంఘాల నాయకులు తహసిల్దార్ భోజన్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గిరిజనన మండలంలో ఆర్ఐగా ఆదివాసి ఉద్యోగి కమలను విధుల్లో కొనసాగించాలన్నారు. ఆదివాసి ఉద్యోగి మండలంలో కొనసాగడం వల్ల గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంద్ర భూమన్న, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అనంతరావు,బాపు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 04 ఆగష్టు 2025

# ఆవు మాసం పట్టుకున్న బజరంగ్దళ్ కార్యకర్తలు

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం నుండి తరలిస్తున్న ఆవు మాంసాన్ని బజరంగ్దళ్ కార్యకర్తలు తర్లపాడు గ్రామం వద్ద పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి పోస్టుమార్టం చేసి, కేసు నమోదు చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, సురేష్ సురేష్, పడాల రాజశేఖర్, సాయి ప్రణీత్, ప్రతాప్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే
# విడుదల చేయాలి-ఏబీవీపీ డిమాండ్

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను చిన్న చూపు చూస్తుందని ఏబీవీపీ నాయకులు అన్నారు. వాసవి మాత ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడినారు. విద్యార్థులకు 8500 కోట్ల ఫీజు బాకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. గురుకుల పాఠశాలల్లో ఏదో ఒక చోట ఫుడ్ ఫైజన్ జరుగుతూనే ఉందని అన్నారు. తక్షణమే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

# పెళ్లి, పదవి విరమణకు హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఆగస్టు 3. సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన కొప్పుల రవి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను దీవించి ఆశీర్వదించారు. అలాగే బోథ్ మండలానికి





చెందిన గుండోజి కళావతి రాజేందర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండోజి రాజేందర్ అటవీ శాఖ కార్యాలయంలో జమేదార్ గా విధులు నిర్వహిస్తూ ఆదివారం పొచ్చర సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, తిరుమల గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, అభిలాష్ చిన్నయ్య,సోమన్న, ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

**కాసిపేట, ఆగస్టు 2, సూర్య మెజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6,7,ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ తరగతులలో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీటు కేటాయించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ కలీల్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 4 వ తేదీన కాలేజీలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

# ఉచిత ఫిజియోథెరపీ శిబిరం

**లక్షెట్టిపేట, ఆగష్టు 03, సూర్య మేజర్ న్యూస్ :**


పట్టణంలోని యాక్టివ్ లైఫ్ ఫిజియోథెరపీ క్లినిక్‌లో ఆదివారం ప్రత్యేకంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఐ ఏ పి) మంఛిర్యాల్ జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మంఛిర్యాల్ జిల్లా ఐ ఏ పి అధ్యక్షులు, యాక్టివ్ లైఫ్ ఫిజియోథెరపీ క్లినిక్ డైరెక్టర్ డా. అకుల అజయ్ కుమార్ (పిటి), ఐ ఏ పి మంఛిర్యాల్ జిల్లా బ్రాంచ్ జనరల్ సెక్రటరీ డా. ఆర్. కుమార్ స్వామి (పిటి) ప్రధాన అతిథులుగా హాజరై, స్వయంగా రోగులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పెంపొందించడం, దీర్ఘకాలిక నొప్పుల సమస్యలను మందులు లేదా శస్త్రచికిత్స అవసరం లేకుండా తగ్గించగలమన్నారు. భవిష్యత్‌లో అనుసరించాల్సిన హెల్త్ టిప్స్ తెలిపారు. అనంతరం ప్రజల్లో ఫిజియోథెరపీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.శిబిరంలో మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి,మెడ నొప్పి ,భుజ సమస్యలు, కీళ్ల నొప్పులు, కండరాల గాయాలు, నాడీ సంబంధిత సమస్యలు, సర్జరీ తర్వాత పునరావాస చికిత్స , క్రీడలలో గాయాలు,పొజిషన్,పోస్చర్ కరెక్షన్ వ్యాయామాలు చేపించి రోగులకు సేవలందించారు. ఈ శిబిరంలో పట్టణం మరియు పరిసర గ్రామాల రోగులు పాల్గొన్నారు. అనేక మంది వృద్ధులు, మహిళలు, కూలీలు, ఉద్యోగులు, క్రీడాకారులు ఈ సేవలను పొందారు.రోగులు తమ సమస్యలకు తక్షణ సలహాలు,సమగ్ర పరీక్షలు, సమర్థవంతమైన చికిత్స అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు.



# మరుగుదొడ్ల నిర్వహణకుడి పై కత్తితో దాడి పరిస్థితి విషమం

**గుడిహత్నూర్ మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని మరుగుదొడ్ల నిర్వాహకుడు రామ్ కుమార్ పాండే మెడపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బీహార్ కు చెందిన రామ్ కుమార్ పాండే గత కొన్ని సంవత్సరాల నుండి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో గల మరుగుదొడ్ల నిర్వహణ చేస్తున్నాడు.ఆదివారం ఉదయం రక్తపు మడుగులో కొట్టుమిడుతున్న రామ్ కుమార్ పాండే ను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.రామ్ కుమార్ పాండే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం రిమ్స్ వైద్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.రామ్ కుమార్ పాండే వద్ద గత రెండు సంవత్సరాల నుండి పనిచేస్తున్న గోలు అలియాస్ ఆనంద్ ఈ హత్యయత్నానికి పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.గోలు ఫరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న నిందుతుడి కోసం గాలిస్తున్నారు.





# కాంగ్రెస్ పార్టీలో చేరిన చింతల్ బోరి బి ఆర్ ఎస్ నాయకుడు

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన - ఆడ గజేందర్

**నేరడిగొండ ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండలం చింతల్ బోరి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకుడు జోగి సమాజ్ అధ్యక్షుడు నాగనాథ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేరడి గొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ జోగి సమాజ్ అధ్యక్షుడు నాగనాథ్ కు కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగనాథ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ఆడే గజేందర్ తోనే సాధ్యమని అన్నారు. వారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న



కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాగనాథ్

పథకాలు అద్భుతం అన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన తెలిపారు. సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ మళ్లీ అధికారంలో రావడం కల అని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదవారికి చేరుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన చింతల్ బోరి నాగ నాథ్ కు పార్టీలో సమస్య స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ చేరికలు చింతల బోరి మాజీ సర్పంచ్ బుర్కే రాందాస్, నాయకులు కేంద్రే మాధవరావు పటేల్, ఏమిటి రాజశేఖర్ రెడ్డి బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు బద్దం పోతారెడ్డి, యం డి సద్దాం,గజ్జెల అశోక్ తదితరులు ఉన్నారు.

## కడ్తాల్ లో వైభవంగా ఆంజనేయస్వామి
# ఆలయం ఎదుట ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

## పాల్గొన్న ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ -శోభారాణి సత్యనారాయణ గౌడ్

**సోన్, ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని కడ్తాల్ గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఎన్.హెచ్ 44 జాతీయ రహదారి పడమటి ముఖ ద్వారం ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట గజ స్థంభం (ఏకశిల)ప్రతిష్టాపన కార్యక్రమం వేద మంత్రోచ్చరణ మధ్య ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ వి.శోభారాణి, సత్యనారాయణ గౌడ్ దంపతులు హాజరై ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలకు మేలు కలగాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు బర్మ రాజ నరసయ్య, పిఎసిఎస్ మంజులాపూర్ వైస్ చైర్మన్ బి .గంగాదాస్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బర్మ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ భీమేష్, నాయకులు కే. లక్ష్మారెడ్డి, మద్దెల గంగాధర్,గుర్రం ఆశన్న, బర్మ శ్రీకాంత్, పూజారి రాజేశ్వర్, నాయకులు అంకం రవి, గుర్రం గంగన్న, సాయన్న గ్రామ ప్రజలు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న గుర్తింపు సంఘం
# నిర్మల్ జిల్లా కవులకు ఘనంగా సన్మానం

**నిర్మల్,ఆగస్టు 3,సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘ భవనంలో జిల్లా కలం స్నేహం ఆధ్వర్యంలో జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కవులు కళాకారులకు కలం స్నేహం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మాన్ గోపాల్ ఆచార్య, నిర్వాహకులు హరిరమణ,సుధ తదితరులు జ్ఞాపిక,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్యక్షులు దేవి ప్రియ,కార్యదర్శి కడారిదశరథ్,ఉపాధ్యాక్షులు శ్యామల,కవులు రావుల గంగన్న,నాగరాజు,అంజయ్య,భూమన్న,సుజాత,తోట గంగాధర్,ప్రతిభ నాట్య చిన్నారులు ప్రణవ శ్రీ,సరక్షి తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్యం వెంటనే లాభాలు ప్రకటించాలి-సిఐటియు
## సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న గుర్తింపు సంఘం

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 03, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి బ్రాంచ్ కమిటీ సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ఎన్నికలతోనే కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి కార్మికుల్లో వస్తున్న అసంతృప్తిని గమనించి ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇస్తున్నారని, ఎన్నికల్లో గెలిచి స్ట్రక్చరల్ సమావేశాలలో చర్చించిన వాటిపై సర్కులర్లు ఇప్పించి అమలు చేయించలేకపోతున్నారని విమర్శించారు. వేజ్ బోర్డ్ ఒప్పందానికి కూడా కమిటీ వేయించి ఆలస్యం చేస్తున్న గుర్తింపు సంఘం తీరే దీనికి నిదర్శనం అని అన్ని సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ వద్ద చేసుకున్న 12.3 ఒప్పందాలను అమలు చేయించలేకపోతున్నారని తాజాగా జరిగిన మెడికల్ బోర్డులో మైనింగ్ స్టాఫ్ కు సూటబుల్ జాబు ఇప్పించలేకపోయారని, గత 9 నెలలుగా ఫిట్ ఇవ్వకుండా ఆపుకొని ఇప్పుడు ఫిట్ ఇవ్వడం సరైనది కాదని, గతంలో తాము గెలిచినప్పుడు జులైలో లాభాల వాటా ఇప్పించామని గొప్పలు చెప్పే నాయకులు నేటికీ లాభాలను సంస్థ చేత ప్రకటింప చేయలేక వాటా కోరడం వారి యొక్క చేతకానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. నేటికీ బాట బూట్లు ఇప్పిస్తామని నాణ్యమైన రక్షణ పరికరాలు ఇప్పిస్తామని చెప్తూ కాలం గడుపుతున్నారే తప్ప వాటిని అమలు చేయించలేక పోతున్నారని కార్మికుల్లో విపరీతమైన అసంతృప్తి ఉన్నదని ఇప్పటికైనా గెలిచిన సంఘం కార్మిక సమస్యలపై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. నిన్న కె కె – 5 గని పై జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందడం చాలా బాధాకరమని సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీలు అనుభవజ్ఞులచే నడిపించాలని, ఉన్న కమిటీలు సరిగ్గా పనిచేయకపోవడం మూలంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరైనా కార్మికుల ప్రశ్నిస్తే వారిని రిలేలు మారుస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తూ పోతున్నారని, దానితో డ్యూటీలు చేయలేక నాగాలు పెరుగుతున్నాయని, ఫ్రీ షిఫ్టు నడపడం వలన షిఫ్టు లలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడంతో పని ఒత్తిడి పెరుగుతున్న గుర్తింపు సంఘం పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. రాజకీయ జోక్యం వద్దంటూనే రాజకీయ నాయకుల వెంబడి తిరుగుతున్న గుర్తింపు సంఘం తీరును గమనించాలని, త్వరలో యాజమాన్యం లాభాలు ప్రకటించక పోతే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోర్క.వెంకటేష్ మైనింగ్ స్టాఫ్ సభ్యులు కుక్కల. శ్రీనివాస్ తో పాటు వివిధ గనుల ఫిట్, అసిస్టెంట్ సెక్రటరీలు దెబ్బటీ.తిరుపతి, నాగవెల్లి.శ్రీధర్, పసునూటి.శ్రీకాంత్, ఆగిడి.రాజ్ కుమార్, కాంపెల్లి.నాగరాజు, నామానీ.సురేష్, సయ్యద్. అమీర్, లింగాల.రమేష్, చైతన్య, భద్రి.ఆదర్శ్, మహమ్మద్ తాజుద్దీన్, లు పాల్గొన్నారు.

